# ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**దమ్మపేట,మార్చి.18,(ప్రజాజ్యోతి):** తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారందరికీ నూతన సంవత్సర ఆరంభాన్ని సూచించే ఈ పండుగ ప్రతి ఇంట ఆనందోత్సాహాలతో నిండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఉగాది పండుగ మన సంస్కృతి వైభవాన్ని, కుటుంబ బంధాలను, సామాజిక ఐక్యతను ప్రతిబింబించే పర్వదినమని పేర్కొన్నారు. కొత్త సంవత్సరాన్ని ఆత్మవిశ్వాసంతో, సానుకూల దృక్పథంతో స్వాగతించాలన్నారు. ప్రతి ఒక్కరూ కొత్త ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగి

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 19 | మార్చి | 2026 | పేజీలు : 8





- షడ్రుచుల సమ్మేళనమే ఉగాది
- మానవజీవితానికి ప్రకృతికి సంబంధించిన అచ్చమైన తెలుగు వారి పండుగ
- పుడమితల్లిని పులకింపజేసే వసంతరుతువు ఆగమనం
- నేటి నుండి శ్రీ పరాభవ నామ సంవత్సరం

# యుగానికి ఆది యుగాది

8 లో..

అచ్చమైన ప్రకృతి పండగ ఉగాది. ఇది తెలుగువారి తొలి పండుగ. ఈ రోజు నుంచే తెలుగువారికి కొత్త సంవత్సరం ప్రారంభం అవుతుందని పెద్దలు చెబుతారు. అందుకే కొత్త పనులను ఈరోజునే చాలా మంది ప్రారంభిస్తారు. ఈ రోజునే బ్రహ్మదేవుడి అనుగ్రహంతో ఒక కల్పం ప్రళయంతో అంతమై తిరిగి కొత్త కల్పంలో సృష్టిని ఆరం భించాడని పురాణాలు చెబుతున్నాయి. వైకుంఠనాథుడు మత్స్యా వతారాన్ని ధరించి, సోమకుడిని సంహరించి వేదాలను కాపాడింది కూడా ఉగాది రోజునే అని'ఉగాది' అన్న తెలుగు మాట 'యుగాది' అనే సంస్కృతపద వికృతి రూపమని చెబుతారు.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

# మాదకద్రవ్యాల అక్రమ రవాణా వినియోగాన్ని అరికట్టాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్




**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి18, ప్రజా జ్యోతి:** జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ రవాణా వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి మాదకద్రవ్య నియంత్రణ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ చెక్ పోస్టుల వద్ద నిశిత తనిఖీలు నిర్వహించేందుకు అవసరమైన ఆధునిక యంత్రాల ఏర్పాటుపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు.గ్రామాల్లో గుడుంబా తయారీ, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రతి శాఖ తమ పరిధిలో చేపట్టిన చర్యలు, తనిఖీలు, నమోదు చేసిన కేసుల వివరాలతో కూడిన సమగ్ర నివేదికలను ప్రతి నెల సమర్పించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు మారుమూల ప్రాంతాల్లో నిశితంగా పరిశీలనలు జరిపి గంజాయి సాగు ఎక్కడైనా గుర్తిస్తే వెంటనే

మిగతా 2 లో...

# భయం గుప్పెట్లో సింగరేణి కుటుంబాలు



2 లో...


# 'షాడో సర్పంచ్' వ్యవహారంపై అధికారుల దృష్టి

- పాల్వంచ పంచాయతీల్లో ఆరోపణలపై ఇంటెలిజెన్స్ ఆరా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి/పాల్వంచ, మార్చి 18,ప్రజాజ్యోతి:** పాల్వంచ మండలంలోని గ్రామపంచాయతీల్లో 'సర్పంచ్ పతి'ల పెత్తనం, బినామీ పాలనపై వెలువడిన ఆరోపణలు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారడంతో సంబంధిత శాఖల అధికారులు, ఇంటెలిజెన్స్ విభాగం ఆరా తీసినట్లు విశ్వసనీయ సమాచారం.

మహిళా రిజర్వేషన్ కింద ఎన్నికైన సర్పంచ్ ల స్థానంలో వారి భర్తలు వ్యవహారాలు నడిపిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రత్యేకంగా నివేదికలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామసభలు, అభివృద్ధి పనులు, ఆర్థిక లావాదేవీలపై దృష్టి సారించిన అధికారులు పలు అంశాలను పరిశీలిస్తున్నారని సమాచారం.

**గ్రామసభల నిర్వహణపై నిఘా**



కొన్ని గ్రామాల్లో గ్రామసభల నిర్ణయాలు సర్పంచ్ ల కంటే వారి భర్తలే తీసుకుంటున్నారనే ఆరోపణలపై అధికారులు

మిగతా 2 లో...

## ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

(మొదటి పేజీ తరువాయి...)

విజయాలను సాధించాలని సూచించారు.ఈ ఉగాది ప్రతి కుటుంబంలో శాంతి, సిరిసంపదలు, ఆరోగ్యం, ఆనందం నిండాలని, రైతులు పంటలతో పుష్కలంగా లాభాలు పొందాలని, యువతకు మంచి అవకాశాలు లభించాలని కోరుకున్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలు మరింత ఫలప్రదంగా అమలై ప్రతి ఇంటికి చేరాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అందరికీ మేలు చేకూర్చాలని తన శుభాకాంక్షల్లో తెలిపారు.

## మాదకద్రవ్యాల అక్రమ రవాణా వినియోగాన్ని అరికట్టాలి



(మొదటి పేజీ తరువాయి...)

పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ప్రతి బుధవారం మాదకద్రవ్యాలపై అవగాహన తరగతులు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల పరిధిలో 100 మీటర్ల లోపల పాన్ షాపులు, దుకాణాల్లో సిగరెట్లు లేదా మాదకద్రవ్యాల విక్రయాన్ని అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నారు, అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ రవాణా శాఖ తనిఖీలను ముమ్మరం చేయాలని, తనిఖీల వివరాలు, నమోదు చేసిన కేసుల వివరాలను అందించాలని కోరారు. వైద్య శాఖ పరిధిలో నిర్వహిస్తున్న డి–అడిక్షన్ కేంద్రాల్లో నమోదైన కేసుల వివరాలను తెలియజేయాలని సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లా కావడంతో మాదకద్రవ్యాల రవాణా అధికంగా ఉండే అవకాశముందని, గత నెలలో సుమారు 6000 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాలనీల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ నార్కోటిక్ డాగ్స్ సహాయంతో రాష్ట్రంలోనే తొలిసారిగా కేసులు నమోదు చేసినట్లు వివరించారు.కళాశాలల్లో మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని, అధికంగా బానిసలైన వారిని డి–అడిక్షన్ కేంద్రాలకు తరలిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తుకారం రాథోడ్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విని, పోలీస్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.




# భయం గుప్పెట్లో... సింగరేణి కుటుంబాలు

- ఉద్యోగుల పిల్లలకు, మహిళలకు రక్షణ కరువు
- సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో భద్రతా లోపాలు
- మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఉద్యోగులు
- సింగరేణి యాజమాన్యానికి పట్టదు.... యూనియన్ నాయకులకు గిట్టదు

**కొత్తగూడెం , మార్చి 18 ( ప్రజాజ్యోతి )** సింగరేణి ఉద్యోగుల కోసం కేటాయించిన నివాస భవనాలు ఇప్పుడు భయానక వాతావరణానికి కేంద్రంగా మారుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఉద్యోగుల బదిలీలు, పదవీ విరమణల కారణంగా ఖాళీ అయిన క్వార్టర్స్ పై నేరచరిత్ర కలిగిన వ్యక్తులు పాగా వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖాళీగా ఉన్న సింగరేణి క్వాటర్స్ ఇండ్ల తాళాలు పగల గొట్టి ఇండ్లు అక్రమణకు గురి చేస్తున్న పరిస్థితి రుద్రంపూర్ లో చోటు చేసుకుంటుంది. సింగరేణి ఉద్యోగుల కేటాయించిన క్వార్టర్స్ ఇప్పటికే సగం పైగా కబ్జాచెరలో ఉన్నట్లు తెలుస్తుంది. నేర చరిత్ర కలిగిన వారి వలన సింగరేణి కుటుంబాలు భయాందోళనకు గురవుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఉద్యోగులు విధుల్లో నిమగ్నమై ఉండగా వారి కుటుంబాలు కాలనీల్లో అభద్రతగా వాతావరణగా మారుతున్నాయని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికే కొన్ని సింగరేణి క్వార్టర్స్ లో దొంగతనాలు జరిగాయని మహిళలు, పిల్లలు సాయంత్రం తర్వాత బయటకు రావడానికి కూడా భయపడుతున్నారని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఖాళీ సింగరేణి క్వార్టర్స్ లలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులు

సహచర ఉద్యోగులు బదిలీపై వెళ్లడంతో ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్స్ పై కొందరు అనుమానాస్పద వ్యక్తులు నిఘా వేసి అక్రమంగా ఆక్రమిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారిక పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ పరిస్థితి మరింత మితి మీరుతుందని కాలనీ వాసులు చెబుతున్నారు. విధుల్లో ఉండే సింగరేణి ఉద్యోగులకు కాలనీల్లో భద్రతా లోపాలు ఉండడంతో ఉద్యోగులు విధులు నిర్వహించడంలో కూడా మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని సమాచారం. కుటుంబాల భద్రత పై ఆందోళన కారణంగా పని పై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేని పరిస్థితి నెలకొన్నట్లు బాధితులు ఆవేదన చెందుతున్నారు.

### నిద్రమత్తులో సింగరేణి సెక్యూరిటీ,విజేలెన్స్ వ్యవస్థ ఎక్కడ....?

సింగరేణి సెక్యూరిటీ, విజిలెన్స్ విభాగం మౌనం వీడకపోతే పరిస్థితి మరింత దిగజారే అవకాశముందని ఉద్యోగులు హెచ్చరిస్తున్నారు. కాలనీల్లో సీసీ కెమెరాలు, రాత్రిపూట గస్తీ, ఖాళీ ఇళ్ల పై పర్యవేక్షణ వంటి చర్యలు వెంటనే చేపట్టాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నారు.

### సి & ఎమ్ డి తక్షణమే స్పందించాలి:★బాధిత ఉద్యోగి కుటుంబం

సంస్థ సి & ఎమ్ డి తక్షణమే స్పందించి ఆక్రమణకు గురైన సింగరేణి క్వార్టర్స్ తొలగించి, ఉద్యోగుల కుటుంబాలకు రక్షణ కల్పించాలని బాధితులు కోరుతున్నారు. ఖాళీ క్వార్టర్స్ పై ప్రత్యేక దర్యాప్తు చేసి భద్రతా చర్యలు బలోపేతం చేయాలని ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఉద్యోగుల చెమటతో నడుస్తున్న సింగరేణి సంస్థలో వారి కుటుంబాలే భయంతో జీవించాల్సి పరిస్థితులు ఉన్నాయంటే దురదృష్టకరం అని పలువురు చర్చించుకోవడం గమనార్హం. ఇప్పటికైనా సంస్థ మేల్కొని కాలనీల్లో భద్రతా వాతావరణం పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది.



# 'షాడో సర్పంచ్' వ్యవహారంపై అధికారుల దృష్టి

(మొదటి పేజీ తరువాయి...)

ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిసింది. గ్రామసభల హాజ రు రికార్డులు, నిర్ణయాల నమోదు విధానం, సమావేశాల మినిట్స్ ను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

**అభివృద్ధి పనులు – బిల్లుల పరిశీలన**

గ్రామాల్లో పనులు పూర్తికాకపోయినా బిల్లులు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలపై సంబంధిత రికార్డులను పరిశీలిస్తున్నారు. పంచాయతీ స్థాయి లో చేపట్టిన పనుల భౌతిక తనిఖీలు, ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసిన ఫోటోలు, జీపీఎస్ వివరాలను సరిపోల్చే ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

**ఫోటోలు, జీపీఎస్ డేటాపై అనుమానాలు**

పని జరగకపోయినా ఫోటోలు అప్ లోడ్ చేసి బిల్లులు పొందుతున్నారనే ఆరోపణలపై సాంకేతికంగా కూడా పరిశీలన జరుగుతున్నట్లు సమాచారం. జీపీఎస్ లొకేషన్ వివరాలు, ఫోటో అప్లోడ్ సమయాలు, సంబంధిత యాప్ వినియోగంపై సాంకేతిక నిపుణుల సహాయంతో విచారణ సాగుతోందని తెలుస్తోంది.

**ఆర్థిక లావాదేవీలపై దృష్టి**

పంచాయతీ నిధుల వినియోగంలో అనుమానాలు వ్యక్తమవడంతో చెక్కుల జారీ, నగదు ఉపసంహరణ, లబ్ధిదారుల ఖాతాల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. సర్పంచ్ కుటుంబ సభ్యులు లేదా సన్నిహితుల పేర్లతో నిధులు మళ్లించారనే ఆరోపణలపై బ్యాంక్ లావాదేవీలను కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం.



**సిబ్బందిపై ఒత్తిడి ఆరోపణలు**

పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి, బదిలీలు జరిగిన ఘటనలపై కూడా అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. విధుల్లో స్వేచ్ఛ లేకపోవడం, నిబంధనలకు విరుద్ధంగా పనిచేయాల్సిన పరిస్థితులపై సిబ్బంది అభిప్రాయాలు కూడా తెలుసుకుంటున్నట్లు తెలిసింది.

**మహిళా సాధికారతపై ప్రశ్నలు**

మహిళా సర్పంచ్ లకు కేటాయించిన అధికారాలు వాస్తవంగా అమలవుతున్నాయా లేదా అన్న అంశంపై కూడా నివేదిక సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. మహిళా రిజర్వేషన్ లక్ష్యం క్షేత్రస్థాయిలో నెరవేరుతోందా అన్నదానిపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

**విచారణకు అవకాశం**

ఆరోపణలు ప్రాథమికంగా నిజమని తేలితే సంబంధితులపై శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశం ఉందని అధికార వర్గాలు సంకేతాలు ఇస్తున్నాయి. అవసరమైతే ప్రత్యేక విచారణ బృందం నియమించి పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టే అవకాశమూ ఉన్నట్లు తెలుస్తోంది.

**ప్రజల్లో ఆసక్తి, అప్రమత్తత**

ఈ పరిణామాలపై స్థానిక ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు. గ్రామపంచాయతీల్లో పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అమలవుతుందా అన్నదానిపై ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మొత్తం మీద పాల్వంచ మండలంలోని పంచాయతీ వ్యవహారాలు ఇప్పుడు అధికారుల దృష్టిలోకి రావడంతో, రాబోయే రోజుల్లో కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశముందని భావిస్తున్నారు.

# విద్యార్థుల పఠన సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి అవసరం: కలెక్టర్ అంకిత్





**టేకులపల్లి,మార్చి 18, ప్రజాజ్యోతి:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం టేకులపల్లి మండలంలో ఆకస్మిక పర్యటన నిర్వహించి పాఠశాలలు, పదో తరగతి పరీక్షలు,వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించారు.ముందుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, నిర్వహణ, హాజరు,పర్యవేక్షణపై వివరాలు తెలుసుకున్నారు. కేంద్రానికి కేటాయించిన 180మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని, మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా చూడాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ పరికరాలను పూర్తిగా నిషేధించాలని స్పష్టం చేశారు.పాఠశాల భవనాల్లో స్లాబ్ పెచ్చులు ఊడిపోవడం, పరిశుభ్రత లోపాలు గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే మరమ్మత్తులు చేపట్టి, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.అనంతరం కోయగూడెం ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. తెలుగు,ఇంగ్లీష్ పాఠ్యాంశాల్లో వెనుకబడిన పరిస్థితి గమనించి ఉపాధ్యాయులకు హెచ్చరికలు జారీ చేశారు.పఠన సామర్థ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని స్పష్టం చేశారు.పాఠశాల కిచెన్ షెడ్,ఆర్‌ఓ ప్లాంట్, తాగునీటి సదుపాయాలను పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహా రం,శుద్ధమైన నీరు అందేలా చూడాలని సూచించారు. ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద నిర్వహించిన వైద్య శిబిరాన్ని కూడా పరిశీలించి, రోగులకు అందుతున్న సేవలను సమీక్షించారు. సుమారు 200 మంది హాజరుకాగా, 100 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.అవసరమైన మందు లు ఉచితంగా అందిస్తూ,అవసరమైన వారిని పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నట్లు వివరించారు. పర్యటనలో మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్, తహసీల్దార్, ఎంపీడీవో, వైద్య అధికారులు వెంకటేష్, దేవా, సిహెచ్‌ఓ పార్వతి, టిహెచ్ఎన్ చంద్రకళ పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం, మార్చి 18 ( ప్రజా జ్యోతి )**ఉగాది పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. మంగళవారం ఆయన భద్రాద్రి జిల్లా, నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. క్రోధినామ సంవత్సరం పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఉగాది పచ్చడి జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని నేర్పుతుందని చెప్పారు. అదే స్ఫూర్తితో నియోజకవర్గ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

## 55వ డివిజన్‌లో రంజాన్ తోఫా పంపిణీ



**కొత్తగూడెం, మార్చి 18 ( ప్రజాజ్యోతి )** సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా చేతుల మీదుగా 55వ డివిజన్‌లో ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా సీపీఐ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అనంతరం చల్లా భాస్కర్, నయీం కురేషీ మాట్లాడుతూ గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రజలకు సేవ చేయడం తమ లక్ష్యమని ఎప్పుడైనా సహాయం కోసం ముందుంటానని తెలిపారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా సహకారంతో 55వ డివిజన్ ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు బుచ్చి రాములు, బత్తుల సురేష్, డి. శ్రీను, ఇంద్రాల మురళి, జహీద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో రంజాన్, ఉగాది వేడుకలు



**కొత్తగూడెం, మార్చి 18 ( ప్రజాజ్యోతి )** స్థానిక 14వ వార్డులోని మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో రంజాన్, ఉగాది పండుగలను ముందస్తుగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా మాట్లాడుతూ అన్ని మతాల పండుగలను పరస్పరం గౌరవించుకోవాలని తెలిపారు. కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే పిల్లల్లో మంచి విలువలు పెంపొందించాలని అన్నారు. జరిగిన కార్యక్రమం లో విద్యార్థులు నృత్యాలు, పాటలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. చివరగా అందరూ ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీషా, నుసరత్, లక్ష్మీ ప్రసన్న, విజయలక్ష్మి, సల్మా, జేఫీషా, సరస్వతీ, సల్మా జబీన్, నాజియా పాల్గొన్నారు.

## చలివేంద్రంను ప్రారంభించిన పట్టణ ఎస్సై తిరుపతి



**భద్రాచలం, మార్చి 18, ప్రజాజ్యోతి:** భద్రాచలంలోని సాయిబాబా ఆలయం వద్ద ఓం శ్రీ సాయి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై తిరుపతి, మూడో వార్డు సభ్యులు బొంత రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలు సాయిబాబా ఆలయ మార్గం గుండా వెళ్లే వారికి చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పాల్వంచ త్రివేణి పాఠశాలలో ఘనంగా ఉగాది వేడుకలు



**పాల్వంచ, మార్చి 18, ప్రజాజ్యోతి:** పాల్వంచ పట్టణంలోని త్రివేణి పాఠశాలలో నూతన తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల రంగవల్లులతో అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు.విద్యార్థుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉగాది పచ్చడి తయారీ విధానాన్ని ప్రదర్శించి, అందులోని ఆరు రుచుల ప్రాముఖ్యతను వివరించారు. జీవితంలోని సుఖదుఃఖాలను ఈ రుచులు ఎలా ప్రతిబింబిస్తాయో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శ్రీ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈ. రామ్మూర్తి, కిడ్స్ ఇంచార్జి జి. కవిత, ఉపాధ్యాయులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## టిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.30 లక్షల రంజాన్ తోపా కిట్లు

- 3 వేల పేద కుటుంబాలకు పంపిణీ





**పాల్వంచ, మార్చి 18, ప్రజా జ్యోతి :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని టిఎన్ఆర్ (తాండ్ర నారాయణరావు) ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ.30 లక్షల విలువైన రంజాన్ తోపా కిట్లను 3 వేల పేద ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరావు, మహ్మద్ కాజిం అలీ (అమెరికా) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, ములకలపల్లి తదితర ప్రాంతాల్లో స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ తోపా కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి కిట్‌లో 14 రకాల నిత్యావసర ఆహార పదార్థాలు ఉండేలా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.బియ్యం, బిర్యానీ రైస్, గోధుమ పిండి, వంట నూనె, సేమ్యా, పంచదార, జీడిపప్పు, కిస్‌మిస్, ఎండు కొబ్బరి, ఖర్జూరం, పాలు, నెయ్యి, బిర్యానీ మసాలా వంటి పదార్థాలతో కిట్లను సిద్ధం చేసినట్లు ట్రస్ట్ కార్యదర్శి నరాటి ప్రసాద్ తెలిపారు. గత ఐదేళ్లుగా రంజాన్ మాసంలో పేద ముస్లిం కుటుంబాలకు పండుగ సందర్భంగా ఆహార సహాయం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.అదేవిధంగా టిఎన్ఆర్ ట్రస్ట్ సామాజిక సేవలలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలకు రూ.35 లక్షల వ్యయంతో ఆధునిక ఏసీ కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు, ములకలపల్లి ఆసుపత్రికి 108 అంబులెన్స్ కోసం రూ.20 లక్షల సహాయం అందించినట్లు వివరించారు.కెపి జగన్నాథపురం హైస్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు, హమాలీ కాలనీ, వనమా కాలనీల్లో తాగునీటి బోర్లు త్రవ్వింపు, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, ములకలపల్లి మండలంలో 1000 ఎకరాల బీడు భూములకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు రూ.50 లక్షలతో విద్యుత్ సరఫరా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.కోవిడ్ సమయంలో రూ.60 లక్షల వ్యయంతో ఆహార పంపిణీ కార్యక్రమాలు నిర్వహించి, నిత్యావసర వస్తువులను ఇంటింటికీ చేరవేసినట్లు తెలిపారు. అదనంగా దేవాలయాలు, చర్చిల అభివృద్ధి, పాఠశాలలకు మినరల్ వాటర్ ప్లాంట్లు, పేదలకు వైద్య సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. పేదలకు అవసరమైన ప్రతి సందర్భంలో టిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరావు అండగా నిలుస్తున్నారని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

## గ్రామ పంచాయతీ వేలంపాటల ఖరారు

- రామాలయ పార్కింగ్ వేలంపాట రూ.81 లక్షల వరకు వచ్చి వాయిదా

**భద్రాచలం, మార్చి 18, ప్రజాజ్యోతి:** భద్రాచలంలో బుధవారం భద్రాచలం మేజరు గ్రామ పంచాయతీ 2026-2027 ఏడాదికి గాను పలు వేలంపాటలను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. భద్రాచలం గోదావరి బోటు వేలంపాట రూ.26.60 లక్షలకు, కొత్తమార్కెట్ సంత వేలంపాట రూ.4.25 లక్షలకు, చర్చి రోడ్డు షాప్ నెం.ఒకటికి రూ.1.45 లక్షలకు వేలంపాట ఖరారు అయ్యింది. కాగా భద్రాచలం మేజరు గ్రామ పంచాయతీకి కీలక ఆదాయ వనరుగా ఉన్న రామాలయం పార్కింగ్ వేలంపాట నాటకీయ పరిణామాల మధ్య వాయిదా పడింది. వేలంపాట పోటాపోటీగా సాగినప్పటికీ చివరి నిమిషంలో రూ.81 లక్షలకు రాగా పంచాయతీ అధికారులు ఆశించిన ఆదాయం రావడం లేదని వేలంపాటను వాయిదా వేసారు. మరోసారి ఈ వేలంపాటను త్వరలో అధికారులు నిర్వహించనున్నారు.

## పీవీకే 5 ఇంక్లైన్లో డిఎల్ఆర్ కార్మికులకు రంజాన్ తోఫా



**కొత్తగూడెం సింగరేణి, మార్చి 18 - ప్రజాజ్యోతి:** సింగరేణి కొత్తగూడెం ఏరియా పివికే 5 ఇన్క్లైయిన్ కొత్తగూడెంలో ముస్లిం ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని మైన్ మీద పనిచేసే డిఎల్ఆర్ కార్మికులకు కుల మతాలకు అతీతంగా నిత్యవసర సరకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని 5 జాతీయ సంఘాలతో పాటు టీబీజీకేస్ నాయకులు పాల్గొని మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా రంజాన్ పండగ సంతోషాన్ని అందరికీ కలగజేయాలని మనతో పాటు మన చుట్టూ ఉండే వారి ఆకలి తీర్చడంలోనే నిజమైన సంతోషాన్ని కలిగిస్తుందని అన్ని మతాల సారాంశం ప్రకారం ప్రతి వ్యక్తి సంపాదించిన దానిలో కొంత మేర ఇతరులకు సహాయం చేసే తత్వాన్ని కలిగి ఉండాలని ప్రబోధిస్తున్నాయని వాటికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ సహాయ కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని ఇతరులు బాధలను పంచుకొని దేవుడి అనుగ్రహంతో ఆయురారోగ్యాలతో అందరూ సంతోషంగా ఉండాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా మైన్ మేనేజర్ డాక్టర్ శ్యాం ప్రసాద్, ఇతర అధికారులు, ఏఐటీయూసీ నాయకులు ఎస్ నాగేశ్వరరావు, రమేష్ ఐఎన్టీయూసీ నాయకులు ఎండి రజాక్, చిలక రాజయ్య, సవీర్ బాబా, హెచ్ఎంఎస్ నుంచి చిట్టిబాబు, నవీన్ సిఐటియు నుంచి విజయగిరి శ్రీనివాస్ టీబీజీకేఎస్ నుంచి గడప రాజయ్య, వెంకటేశ్వర్లు బి ఎం ఎస్ నుంచి ఎస్ నాగేశ్వరరావు , పివీకే 5 ఇంక్లైన్ ముస్లిం మైనారిటీ ఉద్యోగులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో ఆధ్వర్యంలో పేదలకు ఆహార పొట్లాల పంపిణీ



**భద్రాచలం, మార్చి 18, ప్రజాజ్యోతి:** భద్రాచలంలో బుధవారం తెలంగాణ నాన్ గెజిటేడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పేదలకు, యాచకులకి ఉచితంగా ఆహార పొట్లాలను వివిధ ప్రాంతాల్లో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణలు మాట్లాడుతూ టిఎన్జిఎస్ ఉద్యోగస్తులు కేవలం ఉద్యోగ ధర్మాన్ని కాక ఇటు పేద ప్రజలకి అటు అధికారులకి మద్యే మార్గంగా అందుబాటులో ఉంటూ అనేక రకమైన సేవా కార్యక్రమాలు నిర్వర్తించడంలో ముందు ఉంటదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదల శాఖ కార్యదర్శి శ్యామల శ్రీనివాసరావు, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ జిల్లా కార్యదర్శి పసుమర్తి అపర్ణ, ట్రెజరర్ పడిగ నరసింహారావు అంజిబాబు బ్రహ్మరావు సందీప్ సతీష్ విజయ కుమారి ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు నేడు అంకురార్పణ

- రామాలయంలో పరాభవ నామ ఉగాది వేడుకలు
- ఏప్రిల్ రెండు వరకు తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు



**భద్రాచలం, మార్చి 18, ప్రజాజ్యోతి:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో శ్రీరామనవమి ఉత్సవాలకు సమయం ఆసన్నమైంది. వసంత ప్రయుక్త శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు గురువారం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరగనుంది. ప్రతి ఏడాది ఉగాది రోజున ఉత్సవాలకు అంకురార్పణ జరపడం ఆనవాయితీ. ఈ క్రమంలో గురువారం పరాభవ నామ సంవత్సర ఉగాది రోజున ప్రత్యేక పూజలతో ఆలయ అర్చకులు, వేద పండితులు వేడుకలకు శ్రీకారం చుట్ట నున్నారు. ఉదయం ఆలయంలో మూల వరులకు ప్రత్యేక అభిషేకం (తిరుమంజనం) చేస్తారు. అనంతరం ఉత్సారంభం, ఋత్విక్‌వరణం, రక్షాబంధనం, స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం తాతగుడి ఆలయంలో మృత్సంగ్రహణం, రామాలయంలో అంకురార్పణ నిర్వహిస్తారు. అనంతరం బేడా మండపంలో జరిగే పంచాంగ శ్రవణంలో శ్రీ సీతారాముల వారి ఆదాయ, వ్యయాలు, రాజపూజ్యం, అవమానంతో పాటు రాశి ఫలాలను భక్తులకు వివరిస్తారు. భక్తులకు వేప పూత ప్రసాదం పంపిణీ చేస్తారు.

**నేటి నుంచి రామాలయంలో ఉత్సవాలు ఇలా......**

భద్రాచలంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా నేటి నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అలాగే 23న ధ్వజపట మండల లేఖనం, సార్వభౌమ వాహనపై స్వామి వారి తిరువీధి సేవ, 24న గరుడ ధ్వజపట లేఖనం, గరుడ ధ్వజపటావిష్కరణ, గరుఢ ధ్వజాధివాసం నిర్వహిస్తారు. 25న అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం, దేవతాహ్వానం, బలిసమర్పణ, హనుమద్వాహనంపై స్వామి వారి సేవ ఉంటాయి. 26న రాత్రి మిథిలా స్టేడియం ప్రవేశ ద్వారం వద్ద ఎదుర్కోలు ఉత్సవం నిర్వహిస్తారు. 27న శ్రీ సీతారాముల తిరుకల్యాణం, 28న మహాపట్టాభిషేకం, రాత్రి రథోత్సవం నిర్వహిస్తారు. 29న మహదాశీర్వచనం, 30న చోరోత్సవం 31న ఊంజల్ సేవ, ఏప్రిల్ ఒకటిన వసంతోత్సవం, రెండున చక్రతీర్థంతో తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఇదిలా ఉండగా బ్రహ్మోత్సవాల సందర్భంగా నేటి నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు నిత్యకల్యాణం ఉత్సవాంగ పవళింపు సేవలు రద్దు చేశారు.

**దేదీప్యమానంగా ప్రకాశిస్తున్న రామాలయం...**

నేటి నుంచి భద్రాచలం ఇప్పటి ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. భద్రాచలంలోకి ప్రవేశించే నాలుగు ప్రవేశ మార్గాలతో పాటు మణుగూరు క్రాస్ రోడ్డులో స్వాగత ద్వారాలను ఏర్పాటు చేశారు. అలాగే రామాలయంలో రంగులు వేసే పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. రామాలయాన్ని విద్యుత్తు అలంకరణ చేయడంతో దేదీప్యమానంగా ప్రకాశిస్తోంది. అదేవిధంగా మిథిలా స్టేడియంలో సెక్టార్ల ఏర్పాటు చివరి దశకు చేరుకుంది. అలాగే 4,01,436చదరపు అడుగుల్లో విస్తా కాంప్లెక్సు గోదావరి ఒడ్డున, తలంబ్రాల కౌంటర్లు, కల్యాణ మండపం, ఆలయం చుట్టూ, పర్ణశాలలో పెండాళ్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా మిథిలా స్టేడియంలో సెక్టార్లకు రంగులను పూర్తయ్యాయి. ఇప్పటికే బ్రహ్మోత్సవాల పోస్టర్లు, కరపత్రాలను రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, వివిధ శాఖల అధికారులు, జిల్లా అధికారులకు అందజేశారు. నేడు హైదారబాద్‌లో జరిగే ఉగాది వేడుకల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, గవర్నర్ శివప్రతాప్ శుక్లాలకు శ్రీరామనవమికి ఆహ్వానిస్తూ సంప్రదాయబద్ధంగా రాజపత్రాలను అందజేయనున్నారు.

## ఎంసీ, ఎండీ క్వార్టర్లలో కోతుల బెడదను నివారించాలి

- హెడ్ ఆఫీస్ లో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం



**కొత్తగూడెం సింగరేణి, మార్చి 18 ప్రజాజ్యోతి:** సింగరేణి ప్రధాన కార్యాలయములోని జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం ఛాంబర్ లో బుధవారం సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియా పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన సమస్యల గురించి జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు అధ్యక్షతన ప్రాతినిధ్య కార్మిక సంఘం (ఐఎన్టియూసి) నాయకులతో నిర్మాణాత్మక స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పది అంశాలపై చర్చించారు. మెయిన్ వర్క్‌షాప్‌లో మురుగునీటి వ్యవస్థ యొక్క మరమ్మత్తు లను నిర్వహించి నీరు నిలవ కుండా చేసి మరియు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, సెంట్రల్ వర్క్‌షాప్ లోపల క్వాలిటీ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ షెడ్ నుండి గేట్ వరకు అంతర్గత రహదారి నిర్మాణం చేపట్టాలని, కొత్తగా నిర్మించిన ఎంసీ క్వార్టర్ల కేటాయింపు ప్రక్రియలో "ఇల్లు కోల్పోయిన వారికి" (ప్రాజెక్టు వల్ల స్థానభ్రంశం చెందిన వారికి) ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూసేందుకు, కొన్ని క్వార్టర్లను గ్రేడ్ వారీ సీనియారిటీకి బదులుగా సర్వీస్ వారీ సీనియారిటీ ఆధారంగా కేటాయించాలని, కోతుల బెడద కారణంగా ఎంసీ మరియు ఎండీ క్వార్టర్ల నివాసితులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని, తక్షణ నివారణ చర్యలు (వలలు వేయడం, బోనులతో పట్టుకోవడం లేదా అటవీ శాఖ సమన్వయం) చేపట్టాలని కోరారు. ఎలక్షన్ డ్యూటీ కి వెళ్లినప్పుడు టిఏ తో పాటు డిఏ కి కూడా అర్హత ఇవ్వాలని, ఎస్టాబ్లిష్ మాన్యువల్ ప్రకారం 15 నెలల లోపు పిల్లల తల్లులకు రెండు నర్సింగ్ బ్రేక్ పేర్కొన్నప్పటికీ, దీనిని అమలు చేయడానికి ప్రస్తుతం అధికారిక, స్పష్టమైన సర్క్యులర్ ఏదీ లేదు. అన్ని విభాగాలలో నర్సింగ్ బ్రేక్ విరామ విధానాలను ప్రామాణీకరించడానికి ఒక అధికారిక పరిపాలనా సర్క్యులర్‌ను జారీ చేయవలసిందిగా అభ్యర్థించడమైనదని, సెల్లార్ సమీపంలో కొత్తగా అభివృద్ధి చేసిన పార్కింగ్ ప్రదేశంలో పైకప్పు నిర్మాణాలు లేకపోవడం వల్ల వాహనాలను ఆరుబయట నిలుపుతున్నారు. నిరంతరం అధిక ఉష్ణోగ్రతలకు (ముఖ్యంగా కొత్తగూడెం వాతావరణంలో), భారీ వర్షాలకు గురికావడం వల్ల వాహనాలు వేగంగా పాడవుతున్నాయి. ఇనుప ఫ్రేమ్ షెడ్ల నిర్మాణం కోసం సంబంధిత వారికి సలహా ఇవ్వవలసిందిగా కోరారు. సింగరేణి ప్రధాన కార్యాలయ గెట్ వద్ద పైకప్పుపై ఒక షెల్టర్‌ను నిర్మించవలసిందిగా కోరడమైనది. భద్రతా సిబ్బంది ప్రస్తుతం తీవ్రమైన వేడిలో పనిచేస్తున్నారు కావున వారి ఆరోగ్యానికి మరియు కార్యాచరణ సామర్థ్యానికి ఇండోర్ / కప్పు ఉన్న పోస్ట్ చాలా అవసరమని, ప్రస్తుతం, వర్క్‌షాప్ ఉద్యోగులకు "మైన్ షూస్" జారీ చేయబడుతున్నాయి. అయితే, కార్పొరేట్ వర్క్‌షాప్‌లలో పని చేసే తీరును దృష్టిలో ఉంచుకుని, వాటికి బదులుగా ఓసీ (ఓపెన్ కాస్ట్) ప్రాజెక్ట్ షూస్‌ను అందించవలసిందిగా అభ్యర్థించారు. పీడియాట్రిక్ వార్డులో పిల్లలు బెడ్ పై నుండి కింద పడకుండా నిరోధించడానికి ఒక కీలకమైన భద్రతా చర్యగా పీడియాట్రిక్ వార్డులో సైడ్ గార్డులతో కూడిన పడకలను ఏర్పాటు చేయడం మరియు ఆసుపత్రిలో ఉన్న సమయంలో ప్రాథమిక సౌకర్యాన్ని నిర్ధారించడానికి రోగి సహాయకుల కోసం ప్రస్తుతం ఉన్న చెక్క పడకలను మెత్తని స్పాంజ్ పడకలతో మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) 'కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, ఏసిఎంఓ ఎం.ఉష, ఏజిఎం(ఐఈ) సిహెచ్.వెంకయ్య, ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, ఏజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావు, ఎస్ఈ (సివిల్) రాజేంద్ర ప్రసాద్, ఎస్ఈ(సేఫ్టీ) ఎం.నరేందర్, జూనియర్ ఇన్స్పెక్టర్ డి.నారాయణ రెడ్డి, ఐఎన్టియూసి కార్పొరేట్ ప్రతినిధులు సంజయ్, లలిత లక్ష్మి, ఇతర సంబంధిత డిపార్ట్మెంట్ల అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తపై కళాశాల విద్యార్థులకు అవగాహన



**బూర్గంపహాడ్, మార్చి 18 (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామపంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షన్ మిషన్ గ్రామీణ్ భాగంగా పాల్వంచ డిగ్రీ కళాశాల విద్యార్థులకు తడి, పొడి చెత్త, ప్రమాదకర చెత్త, వర్మికంపోస్ట్ తయారీ తదితర అంశాలపై సర్పంచ్ గుండి బాబూరావు, ఉపసర్పంచ్ మహంకాళి రామారావులు బుధవారం అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి అడిషనల్ డీఆర్డీవో రవి, ఎంపీడీవో జమలా రెడ్డిలు హాజరయ్యారు. పంచాయతీ కార్యాలయం నుంచి డంపింగ్ షెడ్ వరకు విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి అక్కడ వర్మికంపోస్ట్ తయారీ, తడి, పొడిచెత్త వేరుచేయడంపై ఎస్పీఎం రేవతి అవగాహన కల్పించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్ధాలను వివరించి ప్లాస్టిక్ నివారణకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు దుర్గ, లక్ష్మి, బత్తుల శిరీష, కరం సామ్రాజ్యం, కార్యదర్శి స్పందన, ఏపీవో, ఈసీ, టీఏ, ఎఫ్ఎలతో పాటు కళాశాల అధ్యాపకులు, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్





**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి18, ప్రజా జ్యోతి :** జిల్లాలో ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచేందుకు బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. డిసెంబర్–2025 త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ , జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు, ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించగా లీడ్ బ్యాంక్ మేనేజర్, నాబార్డ్ ప్రతినిధులు, వివిధ వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకుల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొనగా ఈసమావేశంలో ప్రాధాన్యతా రంగ రుణాల లక్ష్యాలు , సాధనపై సమగ్ర సమీక్ష నిర్వహించారు, 31-12-2025 నాటికి జిల్లాలో మొత్తం ప్రాధాన్యతా రంగంలో 4945.28 కోట్ల లక్ష్యానికి గాను 4010.50కోట్లు మంజూరు చేయగా 81.10 శాతం సాధన నమోదైనట్లు సమావేశంలో వెల్లడించారు.అదేవిధంగావ్యవసాయ రంగంలో 3899.28 కోట్ల లక్ష్యానికి గాను 3339.70 కోట్లు మంజూరు చేసి 85.65 శాతం సాధన నమోదైంది. ఇందులో పంట రుణాలు 2291.82 కోట్ల లక్ష్యానికి గాను 1415.69 కోట్లు (61.77%), అగ్రి టర్మ్ లోన్స్ 1416.09 కోట్ల లక్ష్యానికి గాను 1280.21 కోట్లు (90.40%), అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 31.41 కోట్ల లక్ష్యానికి గాను 18.44 కోట్లు (58.71%), అనుబంధ కార్యకలాపాలు 159.97 కోట్ల లక్ష్యానికి గాను 625.35 కోట్లు (390.92%) మంజూరు చేసినట్లు వివ రించారు. ఎ ంఎ స్ఎ ంఈ రంగంలో ₹847.80 కోట్ల లక్ష్యానికి గాను ₹563.90 కోట్లు మంజూరు చేసి 66.51 శాతం సాధన నమోదైంది. విద్యా రుణాల్లో 13 కోట్ల లక్ష్యానికి గాను 9.70 కోట్లు (74.62%), గృహ రుణాల్లో 26.30కోట్ల లక్ష్యానికి గాను 21.68 కోట్లు (82.43%) మంజూరు చేయగా, సామాజిక మౌలిక వసతుల రంగంలో 3.30కోట్ల లక్ష్యానికి గాను 0.33 కోట్లు మాత్రమే మంజూరు కావడంతో 10 శాతం సాధన నమోదైందని తెలిపారు.అనంతరం రైతు రుణాల పంపిణీ అంశంపై బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.పంట రుణాల పంపిణీ తక్కువగా వున్న బ్యాంకు అధికారులను తక్కువగా ఉండటంపై కారణాలను ఆరా తీశారు. రైతులు తమ రుణాలను సకాలంలో రీన్యువల్ చేసుకునే అంశంపై విస్తృత అవగాహన కల్పించాలని, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.పునరుత్పాదక ఇంధన రంగంలో 3.24 కోట్ల లక్ష్యానికి గాను 12.37 కోట్లు మంజూరు చేసి 381.79 శాతం సాధన నమోదవడం సానుకూలంగా ఉందని తెలిపారు. ఇతర విభాగాల్లో 152.35కోట్ల లక్ష్యానికి గాను 62.82 కోట్లు (41.23%) మంజూరు చేసినట్లు వివరించారు.స్వయం సహాయక సంఘాలు బ్యాంక్ లింకేజీ, ఎన్పీఏల తగ్గింపు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాల అమలు (పీఎం స్వనిధి, పీఎంఈజీపీ, పీఎం ముద్ర, పీఎం విశ్వకర్మ, పీఎంఎఫ్ ఎంఈ, ఏఐఎఫ్) పై సమీక్ష నిర్వహించి, అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో బ్యాంకింగ్ సేవలు ప్రతి గ్రామానికి విస్తరించేలా చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి లక్ష్య సాధనలో ముందుండాలని అన్నారు, అనంతరం నాబార్డ్ ఆధ్వర్యంలో రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చంద న, సిపిఓ సంజీవ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, రిజర్వ్ బ్యాంక్ అధికారులు నాబార్డ్ అధికారులు సంబంధిత శాఖల అధికారులు అన్ని బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి

- కేంద్రాలను సందర్శించిన సీఐ, ఎస్ఐ



**దమ్మపేట,మార్చి. 18,(ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలంలో నిర్వహిస్తున్న ఎస్ఎస్సి (పదవ తరగతి) పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాలను అశ్వారావుపేట సీఐ పి. నాగరాజు, దమ్మపేట ఎస్ఐ బి. సాయి కిశోర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేలా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. దమ్మపేట మండలంలో మొత్తం ఐదు పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సీఐ పి. నాగరాజు మాట్లాడుతూ, ఎస్ఎస్సి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో కీలకమని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో శాంతి భద్రతలు కాపాడుతూ, బయటి వ్యక్తుల రాకపోకలను నియంత్రించాలని తెలిపారు.ఎస్ఐ బి. సాయి కిశోర్ రెడ్డి మాట్లాడుతూ, పరీక్షలు సజావుగా జరిగేందుకు అన్ని విధాల చర్యలు తీసుకున్నామని, ప్రతి కేంద్రంలో పోలీస్ సిబ్బందిని మోహరించి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు భయపడకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

## లింగ నిర్ధారణ, అక్రమ గర్భస్రావాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- పిసిపిఎన్‌డిటి జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో డీఎంహెచ్‌వో డా. తుకారాం రాథోడ్ ఆదేశాలు






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 18, ప్రజాజ్యోతి:** జిల్లా కార్యాలయంలో బుధవారం పిసిపిఎన్‌డిటి జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. తుకారాం రాథోడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.సమావేశంలో జిల్లాలోని స్కానింగ్ సెంటర్లను ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఫారమ్ 'ఎఫ్'ను సక్రమంగా పూరించి, రిజిస్టర్లను కచ్చితంగా నిర్వహించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా, అక్రమ గర్భస్రావాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆడపిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.అదేవిధంగా గైనకాలజిస్ట్ వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా అబార్షన్ కిట్ల విక్రయాలను పూర్తిగా నిరోధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డా. మొక్కటేశ్వరరావు (పీడియాట్రిషన్, సీహెచ్ బూర్గంపాడు), డా. అనూష లక్ష్మి (గైనకాలజిస్ట్), ఎండి అస్గర్ హుస్సేన్ (డిపిఆర్ఓ), పీఓఎంహెచ్ఎన్ డా. చైతన్య, డా. హరీష్ (డిప్యూటీ డెమో), నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం, తాగునీటి పై ప్రత్యేక శ్రద్ధ

- ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి
- ఎంపీడీవో ఆదేశాలు





**దమ్మపేట,మార్చి. 18,(ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో రవీంద్ర రెడ్డి అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉంచి, లబ్ధిదారులకు ఇళ్లను త్వరగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.మండలంలోని గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తగినంత మంచినీటి సరఫరా అందేలా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.అదేవిధంగా ఉపాధి హామీ పథకం పనులను వేగవంతం చేసి, గ్రామీణ కూలీలకు నిరంతర ఉపాధి కల్పించేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. రాబోయే శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో రోడ్ల ఇరువైపుల చెత్తను తొలగించి, శానిటేషన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర రెడ్డి, ఏపీఓ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఏపిడీ రమణారావు, హౌసింగ్ ఏఈ పాల్గొన్నారు.

## నవోదయలో బ్రిలియంట్ విద్యార్థికి సీటు



**బూర్గంపహాడ్, మార్చి 18 (ప్రజా జ్యోతి) :** బుధవారం ప్రకటించిన నవోదయ ఫలితాల్లో బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక బ్రిలియంట్ కోచింగ్ సెంటర్ విద్యార్థి ఎం.జస్వంత్ సీటు సాధించినట్లు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిలియంట్ కోచింగ్ సెంటర్ నుంచి ఎందరో విద్యార్థులు నవోదయ సైనిక్ స్కూల్లో సీట్లు సాధించడం గర్వంగా ఉందని జస్వంత్ ను ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రెండవ జాబితాలో కూడా నవోదయలో తమ విద్యార్థులు సీట్లు సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో సైనిక్ స్కూల్ ఫలితాల్లో ఏడుగురు విద్యార్థులు బ్రిలియంట్ కోచింగ్ సెంటర్ నుంచి సీట్లు సాధించారని గుర్తుచేశారు.

## రంజాన్ తోపా పంపిణీ

**గుండాల. ప్రజాజ్యోతి. మార్చ్ 18.** రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోపా పంపిణీ చేశారు బుధవారం మండల కేంద్రంలో ముస్లిం కుటుంబాలకు తాసిల్దార్ ఖాసీం తోపాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు రంజాన్ ను ఆనందంగా జరుపుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వం తోపాలను అందజేస్తుందని అన్నారు రంజాన్ పండుగను అందరూ శాంతి వాతావరణంలో జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం కార్పొరేషన్ టెండర్లలో గందరగోళం



**కొత్తగూడెం , మార్చి 18 ( ప్రజాజ్యోతి ) :** కొత్తగూడెం కార్పొరేషన్‌లో బుధవారం నిర్వహించిన టెండర్ల ప్రక్రియ వివాదాలకు దారి తీసింది. మేయర్ మూడే గణేష్, కమిషనర్ సుజాత ఆధ్వర్యంలో టెండర్లు నిర్వహించినప్పటికీ టెండర్ విధానంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సుజాతనగర్ డివిజన్ షాపుల టెండర్ విషయంలో ప్రభుత్వం నిర్ణయించిన ₹14,500కు బదులుగా ₹6,000 కోట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. కబేళ టెండర్ గతంతో పోలిస్తే పెరిగినా ఇతర టెండర్లలో తేడాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని పలువురు పేర్కొంటున్నారు. వీక్లీ మార్కెట్ టెండర్ ₹25,03,000కు, డైలీ మార్కెట్ టెండర్ ₹40 లక్షలకు దక్కినప్పటికీ, వీక్లీ టెండర్ ప్రక్రియలో ఐదుగురు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇద్దరినే పాల్గొననివ్వడం తీవ్ర వివాదానికి దారి తీసింది. దీంతో మిగతా దరఖాస్తుదారులు, కొంతమంది కార్పొరేటర్లు టెండర్ ప్రక్రియలో పారదర్శకత లేదని ఆరోపిస్తూ కార్పొరేషన్ కార్యాలయంలోనే నిరసన వ్యక్తం చేసి వాగ్వాదానికి దిగారు. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వీక్లీ మార్కెట్ టెండర్‌ను తిరిగి నిర్వహిస్తామని కమిషనర్ ప్రకటించినప్పటికీ పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో టెండర్లను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.

## పర్ణశాల రామయ్య ను దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కుటుంబ సభ్యులు



**భద్రాచలం, మార్చి 18, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సభ్యులు బుధవారం దుమ్ముగూడెం మండలం పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న వారికి దేవస్థానం అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి పట్టు వస్త్రాలను అందజేసి ఆలయ విశిష్టతను వివరించారు. తీర్థప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. దర్శనం అనంతరం కుటుంబ సభ్యులు పర్ణశాల సమీపంలోని గోదావరి నదిలో బోటు విహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాణి విద్యా నికేతన్ విద్యార్థి ఉత్తమ ప్రదర్శన



**చర్ల, మార్చ్ 18:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని శ్రీ వాణి విద్యా నికేతన్ విద్యార్థి 2026– 27 నవోద య ఎంట్రన్స్ ఎగ్జామ్స్ లో ఐదవ ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. శ్రీ వాణి విద్యా నికేతన్ ప్రిన్సిపల్ మైనేని పద్మజా మాట్లాడుతూ నవోద య ఎంట్రన్స్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన శ్రీ వాణి విద్యానికేతన్ విద్యార్థి కొంగర గణేష్‌కు కేర్ ఆఫ్ నర్సింగి నా గేశ్వరరావు , రమాదేవి లకు అభినందనలు తెలియచేసి నవోదయ ఎంట్రన్స్ పరీక్షల్లో ఐదవ ర్యాంకు సాధించడం చాలా సంతోషకరంగా ఉన్నదని అన్నారు. శ్రీ వాణి విద్యా నికేతన్ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంలో అహర్నిశలు కష్టపడుతూ వారిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దటంలో మా వంతు ప్రయత్నం మేము చేస్తున్నామని పాఠశాల ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించడం వలన ఉత్తమ ఫలితాలు వస్తున్నాయి అని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వి . గోపి , ఐ . ప్రసన్నకుమారి , జి . లక్ష్మి , వి . వసంతి లను ప్రిన్సిపల్ మైనేని పద్మజ అభినందించారు.

# నవ వొకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో యోగ్యత పత్రాల ప్రదానం

**పాల్వంచ, మార్చి 18, ప్రజాజ్యోతి :** నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న నవ వోకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో వివిధ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు యోగ్యత పత్రాల ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధి అధికారి కె. శ్రీరామ్ హజరయ్యారు. ఇన్స్టిట్యూట్‌లో వెల్డర్, ఫిట్టర్, ఎలక్ట్రికల్, సోలార్ వంటి కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు యోగ్యత పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వెల్డర్ కోర్సు పూర్తి చేసిన ఎన్. సాయిబాబు మాట్లాడుతూ, తాను పొందిన శిక్షణ ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని, శిక్షణ అనంతరం వెమ్ టెక్నాలజీస్‌లో నెలకు రూ. 18,000 వేతనంతో ఉద్యోగం పొందినట్లు తెలిపారు. ముఖ్య అతిథి కె. శ్రీరామ్ మాట్లాడుతూ, నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో అత్యాధునిక పరికరాలతో నిర్వహిస్తున్న ఈ వృత్తి విద్యా శిక్షణ కేంద్రం ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు గొప్ప అవకాశమని పేర్కొన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం సీఎస్ఆర్ మేనేజర్ సి. హెచ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఇప్పటివరకు ఈ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో 2000 మందికి పైగా అభ్యర్థులు వివిధ కోర్సుల్లో శిక్షణ పొందినట్లు తెలిపారు. శిక్షణ పొందిన వారికి సింగరేణి, కేటీపీఎస్, బీహెచ్ఈఎల్ వంటి ప్రభుత్వ సంస్థలతో పాటు కిర్బీ బిల్డింగ్స్, ఎంటార్, హెరిటేజ్ వంటి ప్రైవేట్ సంస్థల్లో కూడా ఉద్యోగ అవకాశాలు లభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐ. గిరిధర్ బాబు (డీజీఎమ్), రమేష్ (డీజీఎమ్), యు.ఎస్.ఎన్. శర్మతో పాటు బిన్ను, సాయి, శ్రావణ్, శ్యామ్, మహేష్, సాయిబాబు, ఉదయ్ కుమార్, అలీ తదితరులు పాల్గొన్నారు.



## సేవాదళ్ పాత్ర కీలకం

- డిజిటల్ సభ్యత్వానికి విశేష స్పందన
- టీపీసీసీ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.జె.కె. అహ్మద్



**పాల్వంచ, మార్చి 18, ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సేవాదళ్ కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎస్.జె.కె. అహ్మద్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ సూచనల మేరకు బుధవారం పాల్వంచ పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో సేవాదళ్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించగా, యువతతో పాటు పెద్దలు, కాంగ్రెస్ అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమం సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు అహ్మద్ సమక్షంలో తమ సభ్యత్వాలను ఆన్లైన్‌లో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చరిత్రలో సేవాదళ్‌కు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావాలను పెంపొందించే వేదికగా సేవాదళ్ నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువగా ఉండే సంస్థగా సేవాదళ్ గుర్తింపు పొందిందని అన్నారు. సేవాదళ్‌ను మరింత బలోపేతం చేయడానికి ప్రతిఒక్కరూ ముందుకు రావాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని సంస్థను శక్తివంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవి రాఘవులు, శేషగిరి రావు, సొమ్మిశెట్టి సంపత్ కుమార్, ఎస్.కె. వసీం, పాషా, హరి సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## నిందితులకు జరిమానా

**టేకులపల్లి, మార్చి 18, ప్రజాజ్యోతి:** మండలంలోని పాత తండ గ్రామంలో గతంలో అదే తండాకు చెందిన ఇస్లావత్ నారాయణ ను కొట్టిన కేసులో నిందితులకు బుధవారం జరిమానా ఇల్లందు మెజిస్ట్రేట్ కీర్తి చంద్రిక రెడ్డి విధించారు. కేసు వివరాలు టేకులపల్లి మండలం పాత తండ గ్రామానికి చెందిన భూక్య రవీందర్, భూక్య బాబు, భూక్య అరుణ్ లు అదే తండాకు చెందిన ఇస్లావత్ నారాయణను ఇష్టానుసారముగా తిట్టి అతన్ని కొట్టారని టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో ఇస్లావత్ నారాయణ ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్సై రాజ్ కుమార్ కేసు దర్యాప్తు చేసి నివేదికను కోర్టుకు సరెండర్ చేశారు. ఈ విచారణలో భూక్య రవీందర్, భూక్యా బాబు, భూక్య అరుణ్ లు దోషులుగా తేలడంతో ఇల్లందు జ్యూడిషనల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇల్లందు జడ్జి డి చంద్రిక రెడ్డి తీర్పును వెలువరించారు. ఈ కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగ్ అనిల్ ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. వీరికి సహకరించిన ఇద్దరు పోస్ట్ కోర్టు కానిస్టేబుల్ రమేష్ రమణలు సహకరించారు.


## దమ్మపేటలో హోటళ్లపై ఆకస్మిక తనిఖీలు

- 36 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు సీజ్, కేసులు నమోదు



**దమ్మపేట, మార్చి. 18, (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలంలో సివిల్ సప్లైస్ అధికారులు హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలపై బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా గృహ వినియోగానికి మాత్రమే అనుమతించిన 36 ఎల్పీజీ డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన సిలిండర్లను దమ్మపేటలోని చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఇండియన్ గ్యాస్ గోడౌన్‌కు తరలించి సురక్షిత భద్రతలో ఉంచినట్లు అధికారులు తెలిపారు. గృహ వినియోగ గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు ఉపయోగించడం చట్ట విరుద్ధమని, ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపార సముదాయాలపై నిత్యావసర వస్తువుల చట్టం సెక్షన్ 6ఎ కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో సివిల్ సప్లైస్ అధికారులు ప్రభాకర్, శివకుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో మరో సారి సత్తా చాటిన ఎక్స్ లెంట్ భాషా హై స్కూల్ విద్యార్థిని



**పినపాక, మార్చి 18(ప్రజా జ్యోతి):** నవోదయ ఎంట్రన్స్ పరీక్షల్లో ఈ బయ్యారంలో గల ఎక్స్ లెంట్ భాషా హై స్కూల్ విద్యార్థిని శేరు వేదాన్విక అత్యంత ప్రతిభ కనబరచి 17వ ర్యాంకును సొంతం చేసుకొని, ఆరవ తరగతికి సీటు సాధించారని ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ తెలిపారు. సీటు సాధించినందుకు పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సాధారణ విద్యార్థులకు ఎంట్రన్స్ పరీక్షలలో సత్తా చాటేలా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యా సంస్థల డైరెక్టర్లు ఖాదర్ షరీఫ్, యాకూబ్ షరీఫ్, ముక్కు నరసారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతిని భావితరాలకు చేరవేయాలి





- **రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**భద్రాచలం, మార్చి 18, ప్రజాజ్యోతి:** గిరిజన మ్యూజియాల్లో పొందుపరిచిన కళాఖండాల ద్వారా వారి సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాన్ని భావితరాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియాన్ని సందర్శించిన ఆయనకు ఐటీడీఏ పీవో బి.రాహుల్, అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. మ్యూజియంలో ఏర్పాటు చేసిన కళాఖండాలను పరిశీలించిన అనంతరం, ప్రతి అంశానికి సంబంధించిన వివరాలను వీడియో రూపంలో అందిస్తే పర్యాటకులకు గిరిజనుల చరిత్ర సులభంగా అవగతమవుతుందని సూచించారు. మ్యూజియం రూపకల్పన, విద్యుత్ అలంకరణ, పరిసరాల అభివృద్ధి ప్రశంసనీయమని తెలిపారు.ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సుమారు 35 వేల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడా సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. గిరిజన సంస్కృతిని కాపాడేందుకు పాతకాలపు వస్తువులను సేకరించి మ్యూజియంగా అభివృద్ధి చేశామని, స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు.అనంతరం చైర్మన్‌ను శాలువాతో సత్కరించి, మ్యూజియం జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుల మతాలకు ప్రతీక రంజాన్







**ఇల్లందు, మార్చి 18, ప్రజాజ్యోతి:** కుల మతాలకు ప్రతీక రంజాన్ అని ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు చైర్ పర్సన్ హాజరై ముస్లింలకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులు సంతోషంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్, 22వ వార్డు కౌన్సిలర్ లను ముస్లిం మత పెద్దలు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మహమ్మద్ జాఫర్, చేనిగారపు శృతి, సైదుమియా, కాంగ్రెస్ పార్టీ నాయకులు దళితరత్న మేకల శ్యామ్, రత్తారపు మల్లీశ్వరి, సుమిత్ర బాబి, చనుమల రామకృష్ణ, చంటి, నెలమర్రి నాగరాజు, కొండపల్లి సంపత్, సంతు, క్రాంతి, కమల్, ఆవునూరు గణేష్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం కులస్తులు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు అభివృద్ధి పథంలో నడవాలి

- **వ్యవసాయ విద్యార్థులకు రైతు సదస్సు కిసాన్ మేళా**
- **కెవికె ఆధ్వర్యంలో అవగాహన**






**కొత్తగూడెం సింగరేణి, మార్చి 18 – ప్రజాజ్యోతి:** స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రైతు సదస్సు కిసాన్ మేళా అనే కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యాలయం నుంచి విస్తరణ సంచాలకులు డాక్టర్ యాకాద్రి పాల్గొని రైతులు కెవికె అందిస్తున్న సేవలను సద్వినియోగం పరుచుకొని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని, తద్వారా రైతులు అభివృద్ధి పథంలో నడవాలని సూచించారు. అలాగే రైతులు మట్టి పరీక్ష చేయించుకుని ప్రధాని గుణంగా ఎరువులు వాడాలని అన్నారు. వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట నుంచి విచ్చేసిన అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్ పాల్గొని... రైతులను ఉద్దేశించి మన ప్రాంతానికి అనుకూలంగా పంట పంటలను పండించుకోవాలని, ఇక్కడ పండిస్తున్న పంటలలో రైతులు ప్రధానంగా ఎదుర్కొంటున్న చీడపీడల సమస్యల గురించి మరియు పార్టీ యొక్క యజమాని పద్ధతుల గురించి వివరించడం జరిగినది. శ్రీ ఇంక్లెన్ గ్రామ సర్పంచ్ ప్రవళిక మాట్లాడుతూ... కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ భరత్ మాట్లాడుతూ... రైతులకు శాస్త్రవేత్తల యొక్క సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని రైతులకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా స్థాయి వెటర్నరీ అధికారి, ఫిషరీ అధికారి వారు అందిస్తున్న స్కీం ల గురించి రైతులకు వివరించడం జరిగినది. అలాగే కొత్తగూడెం టాక్స్ చైర్మన్ మండే హనుమంతరావు పాల్గొని వారి సందేశాన్ని రైతులకు, అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యుదయ రైతులు వారి అభిప్రాయాలను సభాముఖంగా తెలియపరిచారు. చాలామంది ఒత్సాహకులు స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల నుంచి సీనియర్ ప్రొఫెసర్ నాగాంజలి, శిరీష పాల్గొని వారి సందేశాన్ని రైతులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ శరత్చంద్ర, ఉద్యాన శాస్త్రవేత్త బి శివ పాల్గొన్నారు.


## గిరిజనులకు ఉగాది శుభాకాంక్షలు: ఐటీడీఏ పీవో బి. రాహుల్



**భద్రాచలం, మార్చి 18, ప్రజాజ్యోతి:** గిరిజన గ్రామాల్లో సేవలందిస్తున్న ప్రభు త్వ ఉద్యోగులు, గిరిజన సంక్షేమ ఆశ్రమాలు, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. ఉగాది పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆయురారోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని సేవిస్తూ ఆరోగ్యకరమైన జీవితం గడపాలని సూచించారు.ముఖ్యంగా గిరిజన విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, గురువుల పట్ల గౌరవభావంతో చదువుల్లో రాణించి, పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని ఆశీర్వదించారు.

## భద్రాద్రి దేవస్థానం వైదిక సిబ్బందికి ఉగాది పురస్కారాలు





**భద్రాచలం, మార్చి 18, ప్రజాజ్యోతి:** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో పని చేసే ఇరువురు వైదిక సిబ్బందికి ఉగాది పురస్కారాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రామాలయంలో ఋగ్వేద పండితులుగా పని చేస్తున్న కేవీకేఎస్ కామేశ్వరరావు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు అమరవాది మురళీకృష్ణమాచార్యులు ఎంపికయ్యారు. వీరు గురువారం హైదరాబాద్లో జరిగే ఉగాది సంబరాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది పురస్కారాలను అందుకోనున్నారు.

## స్వర్ణ నంది ఉగాది పురస్కారానికి ఎంపికైన తోకల రమేష్



**అశ్వాపురం మార్చి18,ప్రజాజ్యోతి** అశ్వాపురం మండలంలోని మల్లెల మడుగు గ్రామానికి చెందిన తోకల రమేష్ మరో అవార్డు,స్వర్ణనంది ఉగాది పురస్కారానికి ఎంపికయ్యారు.మొగిలి & ఎన్.ఎస్. ఎంటర్టైన్ మెంట్స్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక "స్వర్ణనంది "ఉగాది పురస్కారానికి గాను వివిధ రంగాలలో సేవలందించిన ప్రముఖులను ఎంపిక చేసినట్లు నిర్వహకులు మొగిలి గుణకర్, నాగసాయిలు తెలియజేస్తూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఒక కవి, రచయిత, గాయకుడుగా మాత్రమే కాకుండా, ప్రాచీన జానపద కళ అయిన కోలాటం లో ప్రముఖ మాస్టారుగా గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ వాటిని కొత్త తరాలకు పరిచయం చేయడంలో చేస్తున్న ప్రశంసనీయమైన సేవలు,ప్రత్యేకంగా మహిళల సాధికారత కోసం ఉచితంగా కోలాటం శిక్షణ ఇచ్చి వారి ప్రతిభను వెలికితీసి, వేదికలపై ప్రదర్శించే అవకాశాలను కల్పించిన విధానం, సమాజిక, కళా,సాహిత్య రంగాలలో వారు చేస్తున్న విస్తృత సేవలకు గాను ఉగాది బంగారు నంది పురస్కారం–2026 కు జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత,మాస్టర్ తోకల రమేష్ ను ఎంపిక చేసినట్లు ,ఈ నెల 22న ఆదివారం ఎన్ ఎస్ పి క్యాంపు లోని రామగిరి పంక్షన్ హాల్ ఖమ్మం నందు ప్రముఖుల చేతుల మీదుగా అందజేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ అవార్డుకు తోకల రమేష్ ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు,తోటి ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవార్డు రావడం పట్ల తోకల రమేష్ మాట్లాడుతూ ఈ పురస్కారం నాపై మరింత బాధ్య త పెంచిందని, ఎంపిక చేసిన కమిటీ వారికి,నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.





- షడ్రుచుల సమ్మేళనమే ఉగాది
- మానవజీవితానికి ప్రకృతికి సంబంధించిన అచ్చమైన తెలుగు వారి పండుగ
- పుడమితల్లిని పులకింపజేసే వసంతరుతువు ఆగమనం
- నేటి నుండి శ్రీ పరాభవ నామ సంవత్సరం

# యుగానికి ఆది యుగాది

**అచ్చమైన ప్రకృతి పండగ ఉగాది. ఇది తెలుగువారి తొలి పండుగ. ఈ రోజు నుంచే తెలుగువారికి కొత్త సంవత్సరం ప్రారంభం అవుతుందని పెద్దలు చెబుతారు. అందుకే కొత్త పనులను ఈరోజునే చాలా మంది ప్రారంభిస్తారు. ఈ రోజునే బ్రహ్మదేవుడి అనుగ్రహంతో ఒక కల్పం ప్రళయంతో అంతమై తిరిగి కొత్త కల్పంలో సృష్టిని ఆరంభించాడని పురాణాలు చెబుతున్నాయి. వైకుంఠనాథుడు మత్స్యావతారాన్ని ధరించి, సోమకుడిని సంహరించి వేదాలను కాపాడింది కూడా ఉగాది రోజునే అని'ఉగాది' అన్న తెలుగు మాట 'యుగాది' అనే సంస్కృతపద వికృతి రూపమని చెబుతారు.**

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

అపరిమితమైన కాలంలో పరిమితమైనది మానవ జీవితం అని అందులో మంచి చెడులు సుఖదుఃఖాలు భావావేశాలు నిండి ఉంటాయని అందుకే మానవ జీవితాన్ని షడ్రుచుల సమ్మేళనంతో పోలుస్తుంటారు. అలాంటి పరిమితమైన మానవ జీవితానికి ప్రకృతికి విడదీయలేని విడదీయరాని సంబంధం ఉంది మన పండుగలలో ఉత్సవాలలో సాంప్ర దాయాలలో ఆచారాలలోనూ ఆ విషయం స్పష్టం అవుతూనే ఉంది. ప్రకృతిలోంచి చేర్చిన షడ్రుచుల సమ్మేళనమే ఈ తెలుగు సంవత్సరాది రోజున నూతన శకం పురుడుపోసుకుందని చెబుతారు. యుగా రంభానికి పునాది వేసింది కూడా నేడేనని అందుకే ఉగాదిని కాలానికి సంబంధించిన పండుగగా పూర్వీకులు చెప్పుకుంటారు.



### ››› తెలుగువారి తొలి పండుగ...

ఒక సంవత్సర కాలాన్ని ఆరు రుతువులు 12 నెలలుగా విభజిస్తే ఏడాదిలో వచ్చే తొలి ఋతువే వసం తరుతువు తొలిమాసం చైత్రమాసం వసంతం ఆగమన వేళ కోకిలలు పక్కతిని చూసి పరవశిస్తూ గాలాపాన చేస్తుంటాయికొత్త చిగురుతో చెట్లు కల కలాడుతుంటాయి. హిందీలో లేలేత చిగుళ్ళతో ఉన్న చెట్లు పాతను తరిమేసి కొత్తను ఆహ్వానించాలని మానవ జీవితాలకు సంకేతం ఇస్తూ ఉంటాయి. ప్రకృతి కొత్త జీవితానికి స్వాగతం పలకమంటూ ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని నింపుతూ కొత్త ఆశలతో ఆనందాలతో తెలుగు సంవత్సరం అంతా ఆనంద నిలయంగా మారాలంటూ దారి చూపుతుంది. ఇది సర్వ మానవాళికి కనుల పండుగ కాలమానంలోని అంశాలన్నింటిని పూర్తిగా



ఖగోళ శాస్త్రరీత్యా పురాతన భారతీయులు నిర్ణయించారు. కాలమాన అంశాలైన రోజు, వారం, పక్షం, కార్తె, మాసం, రుతువు ఆయనం, సంవత్సరం, పుష్కరం. శకం, యుగం, కల్పకం మొదలైన అన్నింటినీ ఖగోళ శాస్త్ర ఆధారంగానే ఏర్పాటు చేసుకున్నారు. ఖగోళ పరమైన కాలమానాన్ని పురాణకాలం నుంచి ఆచరించడం భారతీయుల ఘనత. ఇది మన భారతీయుల కాలమాన పరిజ్ఞానానికి ఉన్న అవ గాహనను తెలిజేస్తుంది. అంతే కాదు మన సంస్కృతి, సంప్రదాయాల కునిలు పుటద్దంగా ఉంది ఉగాది.



### ››› షడ్రుచుల (ఆరు)సమ్మేళనం....

ఉగాది నాడు షడ్రుచుల పచ్చడిని ఆరగించడం వెనుక జీవితసారం గోచరిస్తుంది. ఈ పచ్చడిలో తొలిరుచి మధురం.. తీపినిస్తుంది కొత్తబెల్లం... ఇది ఆనందానికి సంకేతం.. కొత్త బెల్లం ఆకలిని కలిగిస్తుంది. ఉగాది పచ్చడిలో రెండో రుచి ఆమ్లం.. పులుపు.. ఈరుచి విసుగుకి సంకేతం. పులుపు జీవితంలో నేర్పుగా వ్యవహరించవలసిన పరి స్థితులను సూచిస్తుంది. ఉగాది పచ్చడిలో ఈ రుచి కోసం కొత్త చింతపండుని ఉపయోగిస్తారు. చింతపండు కఫ వాతాల్ని పోగొడుతుంది. ఉగాది పచ్చడిలో మూడో రుచి కటు.. అంటే కారం. ఈ రుచి సహనం కోల్పోయేట్టు చేసే పరిస్థితులకు సంకేతంగా నిలుస్తుంది. కారం శరీరంలోని క్రిముల్ని నాశనం చేస్తుంది.ఉగాది పచ్చడిలో మరో ముఖ్యమైన రుచి లవణం.. ఉప్పు.. ఇది భయానికి జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం.. ఉగాది పచ్చడి ఆరు రుచుల్లో అతిముఖ్యమైదని చేదు.. ఇది జీవితంలో కలిగే బాధలకు.. దుఃఖనికి సంకేతం.. ఈరుచి కోసం వేప పువ్వుని ఉపయోగిస్తారు. ఈ వేపపువ్వు శరీర ఆరోగ్యానికి కూడా పలు విధాలుగా మేలు చేస్తుంది. ఉగాది రోజున అభ్యంగ స్నానం చేసి.. ఉగాది పచ్చడి చేసి.. పరగడుపున అల్పాహారంగా తీసుకుంటారు. ఉగాది పచ్చడి ఆహారం లో ఉండే ఔషధ గుణాన్ని, వృక్షసంరక్షణ అవసరాన్ని, ఆయుర్వేదానికి ఆహారానికి గల సంబంధాన్ని చెబుతుంది. మనిషి జీవితంలో ఉండే ఎదురయే కష్ట సుఖాలను ఒకేరీతిన చూడాలని సూచిస్తుంది.

### ››› పంచాంగ శ్రవణం....

మానవ జీవితానికి అత్యంత ముఖ్యమైనవి తిథి వార నక్షత్రాలు వీటి ఆధారంగానే జ్యోతిష్య పండితులు మన భవిష్యత్తుని చూస్తారు. ఉగాది రోజు ప్రతి ఒక్కరూ పండితుల వద్దకి వచ్చి పంచాగ శ్రవణాన్ని ఆలకిస్తారు. ఆ ఏడాదిలో తమ తమ జీవితాలలో కలిగే మంచి చెడు అన్నిటినీ ముందుగానే తెలుసుకుని వ్యవహరిస్తూ ఉంటారు. ఈ పద్ధతిని మన పూర్వీకులు ఎప్పటి నుంచో పాటిస్తూనే వస్తున్నారు.

